క్లుప్తంగా

హాస్టల్ గదులకు డోర్లు ఏర్పాటు



సాక్షి ఎఫెక్ట్..

నల్లబెల్లి : మండల కేంద్రంలోని బీసీ బాయ్స్ హాస్టల్‌లోని గదులకు బుధవారం డోర్లు బిగించారు. 'వణుకుతున్నా.. చలించరా?' శీర్షికతో ఈనెల 6న 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యార్థులు ఉంటున్న గదులకు వార్డెన్ రాకేశ్ తలుపులు బిగింపజేశారు. ఇతర సమస్యలనూ త్వరలోనే పరిష్కరించనున్నట్టు ఆయన తెలిపారు.

'మిషన్' పనుల పరిశీలన



నర్సంపేట రూరల్ : స్వచ్ఛభారత్ మిషన్ కింద మండలంలోని నాగుర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న పనులను కేంద్ర బృందం సభ్యులు ఏఏఓ అశోక్ కుమార్, కన్సల్టెంట్ కిషన్ సింగ్, సీనియర్ అసిస్టెంట్ సౌరభ్ సింగ్ బుధవారం పరిశీలించారు. గ్రామస్థాయిలో చేపట్టిన పనులపై అడిగి తెలుసుకున్నారు.

మండలంలో..

చెన్నారావుపేట : మండలంలోని ఖాదర్‌పేట, కోనాపురం గ్రామాల్లో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా నిర్మించిన మరుగుదొడ్లను కేంద్ర బృందం సభ్యులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్ 2015లో ఫేజ్1, ఫేజ్ 2 మరుగొడ్ల నిర్మాణ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీవాణి, ఏపీఓ అరుణ, ఈసీ కిశోర్, ఎంపీఓ శ్రీధర్‌రాజు, కార్యదర్శి వీరన్న పాల్గొన్నారు.

విరాళం

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంటలోని కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయానికి మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పసునూటి కృష్ణారెడ్డి అతడితండ్రి నర్సింహారెడ్డి, సోదరుడు నారాయణరెడ్డి జ్ఞాపకార్థం రూ.25 వేల 116 విరాళం అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చెన్నారావుపేట : మండలంలోని అమృతండాలో భూక్య దివ్య నర్సింహస్వామి, సార్కులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బోడ నర్సింహ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నల్లబెల్లి : మండలంలోని ఒల్లెనర్సయ్యపల్లిలో కదురు లింగయ్య ఇంటి ఎదుట అక్రమంగా నిల్వ చేసిన 14 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్ బాబు మీడియాకు వివరాలు వెల్లడించారు. సుమారు రూ.18 వేల 200 విలువైన రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేశారనే సమాచారం అందడంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రుద్రగూడెంకు చెందిన తూర్పాటి కుమార్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై చెప్పారు.

ప్రణాళికతో చదివి లక్ష్యాన్ని సాధించాలి

వర్ధన్నపేట : విద్యార్థులు ప్రణాళికాయుతంగా చదివి లక్ష్యాలను సాధించాలని సామాజిక సేవా కార్యకర్త బంక మాణిక్యరావు కోరారు. మండలంలోని ఇల్లందలోని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో ప్రత్యేకాధికారి కరుణశ్రీ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మానవ విలువలపై మాణిక్యరావు పాటలు, నృత్యాలతో అవగాహన కల్పించారు. అనంతరం మాణిక్యరావు మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనిత, కల్యాణి, స్వప్న, శుభప్రియ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పురుగుల మందు కంపెనీపై చర్య తీసుకోవాలి

దుగ్గొండి : నకిలీ పురుగుల మందు విక్రయించి మిరప తోటల నాశనానికి కారణమైన కంపెనీ యాజమాన్యం, డీలర్‌పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన రైతు ముద్దం యుగందర్ నల్లబెల్లిలోని ఓ దుకాణంలో సీగ్నో బయో పురుగు మందు తీసుకువచ్చి మిరప చేనుపై పిచికారీ చేయగా పంట పూర్తిగా ముడతగా మారి ఎండిపోయిందన్నారు. దెబ్బతిన్న పంటను నాయకులు బుధవారం పరిశీలించగా కృష్ణారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కడియాల వీరాచారి, మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, బత్తిని కిషోర్, తాళ్లపల్లి రవి, ముద్దం స్వామి పాల్గొన్నారు.

సర్వే షురూ.. ఇంటింటికీ స్టిక్కరింగ్

సాక్షి నెట్‌వర్క్ : జిల్లావ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, కుల సమగ్ర సర్వే బుధవారం షురూ అయ్యింది. నర్సంపేట, నల్లబెల్లి, రాయపర్తి, సంగెం, వర్ధన్నపేట, ఖానాపురం, దుగ్గొండి, తదితర మండలాల్లో ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరుగుతూ స్టిక్కరింగ్ చేశారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంఈఓలు, ప్రత్యేక అధికారులు సర్వేను పర్యవేక్షించారు. తొలి రోజు కావడంతో పలు చోట్ల ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్లను గుర్తించడంలో కొంత గందరగోళానికి గురయ్యారు.



నల్లబెల్లి : దోర్‌కు స్టిక్కర్ అంటిస్తున్న తహసీల్దార్



దుగ్గొండి : ఇంటికి స్టిక్కర్ వేస్తున్న ఎంపీఓ శ్రీధర్



ఖానాపురం : స్టిక్కరింగ్ చేస్తున్న ఎన్యుమరేటర్లు



సంగెం : సర్వేను చేస్తున్న అధికారులు



నర్సంపేట రూరల్ : భాంజీపేటలో..

రాజకీయాలకు అతీతంగా కులగణన

● మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య

నర్సంపేట : రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కులగణన సర్వే చేపడుతోందని కాంగ్రెస్ పార్టీ నేత, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ తెలిపారు. పట్టణంలోని 22వ డివిజన్‌లో బుధవారం చేపట్టిన ఇంటింటి సర్వేను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా కాంగ్రెస్ అడుగులు వేస్తోందని చెప్పారు. బీసీ కులాలకు సరిపడేలా నిధులు కేటాయించాలన్న నిర్ణయం మేరకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి సర్వే చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలు వివరాలు అందిస్తే పథకాల అమలు ప్రభుత్వానికి మరింత సులభం అవుతుందన్నారు. కార్యక్రమంలో మున్సి పల్ టౌన్ ప్లానింగ్ అధికారి సంధ్యారాణి, సర్వే అధికారి ఆర్‌పీ కక్కెర్ల దేవమని, వార్డు కమిటీ సభ్యులు తోకల శ్రీనివాస్, భారతి తదితరులు పాల్గొన్నారు.



సర్వే చేస్తున్న సర్వే అధికారులు

అవకతవకలకు పాల్పడొద్దు



చెన్నారావుపేట : ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు విషయంలో అవకతవకలకు పాల్పడొద్దని డీఎస్ఓ కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు మండలంలోని లింగాపురం కార్తికేయ రైస్ మిల్లును బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎం సంధ్యారాణి, డీటీ మధుసూదన్, సివిల్ సప్లయిస్ అధికారులు తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఏర్పాట్లు



కొలతలు వేస్తున్న ఎంపీడీఓ, తదితరులు

సంగెం : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎంపీడీఓ రవీందర్ తెలిపారు. కార్యాలయ ఆవరణలో ఇంటి నిర్మాణానికి బుధవారం కొలతలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి నిర్ణయించిన క్రమంలో జిల్లా హౌజింగ్ నోడల్ అధికారి, డీఆర్‌డీఓ కౌసల్యాదేవి ఆదేశాల మేరకు మోడల్ ఇంటి నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఇల్లు నిర్మించే దిశగా 400 చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించి మార్కింగ్ చేసినట్లు చెప్పారు. ఇందిరమ్మ మోడల్ ఇల్లు గృహ నిర్మాణ శాఖ ఏఈ కార్యాలయంగా, లబ్ధిదారులకు మోడల్ ఇల్లుగా ఉపయోగపడనుందని వివరించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఓంప్రకాశ్, ఈజీఎస్ ఏపీఓ గణేశ్, టెక్నికల్ అసిస్టెంట్లు రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని ఫిర్యాదులనూ విచారణ చేయాలి



నెక్కొంద: పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రతీ ఫిర్యాదుపై కొత్త చట్టాల ప్రకారం త్వరగా విచారణ చేపట్టాలని డీసీపీ రవీందర్ అన్నారు. బుధవారం రాత్రి నెక్కొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి విధుల పట్ల పలు సూచనలు చేసి, క్రమశిక్షణతో ఉండాలన్నారు. అనంతరం పరిసరాలను, సన్నిహిత పిటిషన్లను, రికార్డులను పరిశీలించారు. ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డీసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సీఐ చంద్రమోహన్, ఎస్సై మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులాల్లోనూ 'రోటరీ' సేవలు

● క్లబ్ వరంగల్ ప్రెసిడెంట్ రాజగోపాల్‌రావు

పర్వతగిరి : రోటరీ క్లబ్ గురుకులాల్లోనూ సామాజిక సేవలు నిర్వహిస్తోందని క్లబ్ వరంగల్ అధ్యక్షుడు కురువెళ్లి రాజగోపాల్‌రావు తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయ (కేజీబీవీ)కి క్లబ్ వరంగల్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మైక్ సెట్ బహూకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా అధ్యక్షత వహించగా అతిథిగా రాజగోపాల్‌రావు హాజరై మాట్లాడారు. విద్యార్థులకు, గురుకులాలకు అవసరమైన సదుపాయాలు కల్పించే దిశగా క్లబ్ చొరవ తీసుకుంటుందని తెలిపారు. జీసీడీఓ ఫ్లోరెన్స్, ఎంఈఓ గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గంట వేణుగోపాల్, పూర్వ అధ్యక్షుడు దీకొండ నర్సింహారావు, ఇమీడియెట్ ప్రెసిడెంట్ కొండూరి శివప్రసాద్, డైరెక్టర్ గాదె ఎల్లరాజు, ఇన్నర్ వీల్ మాజీ గవర్నర్ విజయగోపాల్‌రావు, సీసీఓ గారె జయరాజ్ పాల్గొన్నారు.



మైక్ సెట్ ఇస్తున్న రాజగోపాల్‌రావు, తదితరులు

చెకుముకి పోటీలను విజయవంతం చేయండి

నల్లబెల్లి : నేడు (గురువారం) పాఠశాల స్థాయిలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ పోటీల్లో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కన్వీనర్ శ్రీరాం సంతోశ్‌కుమార్ కోరారు. స్థానిక హైస్కూల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఈనెల 21న మండల స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం చెకుముకి సైన్స్–3 సంబరాల వాల్‌పోస్టర్‌ను ఇన్‌చార్జ్ హెచ్‌ఎం పద్మజతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్‌బాబు, అన్నాదేవి, బుచ్చన్న, శోభారాణి, కొమురయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సాయిరమణ

ఖానాపురం : విద్యార్థులు సమాజం పట్ల అవగాహన పెంచుకుని చైతన్యవంతులై జీవితంలో ఉన్నతంగా ఎదగాలని నర్సంపేట రూరల్ సీఐ సాయిరమణ ఆకాంక్షించారు. మండలంలోని సైనిక్ స్కూల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సమాజ ఉన్నతిలో యువత కీలకమన్నారు. విద్యార్థి దశలోనే వ్యసనాలు, అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. క్రీడలు, మెడిటేషన్, తదితరాలను అలవర్చుకుని మానసికంగా, శారీరకంగా బలోపేతం కావాలని సూచించారు. మొబైల్‌ను అవసరానికి మించి వినియోగించొద్దని తెలిపారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాల నివారణలో భాగస్వాములు కావాలని చెప్పారు. సమావేశంలో ఎస్సై రఘుపతి, ప్రిన్సిపాల్ గట్ల సురేందర్, డైరెక్టర్ శ్రీనివాసస్వామి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలి

సంగెం : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ అభ్యర్థిగా బరిలో నిలవనున్న పింగిళి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు ఉపాధ్యాయులను కోరారు. మండలంలోని గవిచర్ల, సంగెం గ్రామాల్లోని స్కూళ్లు, కళాశాలను ఆయన ఆధ్వర్యంలోని బృందం బుధవారం సందర్శించి ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా కమలాకర్‌రావు మాట్లాడారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఫండ్ యూనియన్ కృషి చేస్తోందని చెప్పారు. శ్రీపాల్‌రెడ్డిని గెలిపిస్తే ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారానికి మరింత మెరుగైన అవకాశాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గజ్జెల విజయ్‌కుమార్, కాంతారావు, రాష్ట్ర నాయకులు మంగ రాజన్న, వల్లాజి నర్సింహస్వామి, మండల బాధ్యుడు సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంతోనే జీవితంలో ఉన్నతి

వర్ధన్నపేట : మానసిక ఆరోగ్యం బాగుంటేనే జీవితంలో ఉన్నతి సాధించగలరని ప్రముఖ మానసిక వైద్యనిపుణుడు డాక్టర్ భరత్‌కుమార్ స్పష్టం చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య బుధవారం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భరత్‌కుమార్ మాట్లాడారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని, జ్ఞాపక శక్తి పెంపొందించుకోవాలని సూచించారు. పరీక్షలు, వ్యక్తిగత సమస్యలు, తదితరాల వల్ల మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు పరీక్షలు, ఇతరత్రా అంశాలపై భయాందోళనలు వీడి మానసికంగా ప్రశాంత వాతావరణంలో చదివితే మెరుగైన ఫలితాలు సాధించడమే కాకుండా ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని చెప్పారు. మానసిక ఆందోళన తగ్గించుకునే విషయంలో అవసరమైతే వైద్యులను సంప్రదించాలని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజేంద్రప్రసాద్, తిరుపతి, డాక్టర్ వేణుమాధవ్, శోభారాణి, సువర్ణవేణి, సమీరా, స్వరూప, బోధనేతర సిబ్బంది అనిల్‌కుమార్, వనమాల తదితరులు పాల్గొన్నారు.

11న స్వర్ణ కంకణ ప్రదానం

నర్సంపేట : హైదరాబాద్‌లో ఈనెల 11న వంశీ ఆర్ట్ థియేటర్స్ ఇండియా, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆర్ట్ల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ కవి డాక్టర్ సుద్దాల అశోక్ తేజకు స్వర్ణ కంకణాన్ని ప్రదానం చేయనున్నట్టు ప్రముఖ కవి యోచన కోరారు. ఆ కార్యక్రమ వాల్‌పోస్టర్లను పట్టణంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యోచన మాట్లాడారు. అశోక్ తేజ పాటలతో ఇనుములో హృదయాన్ని మొలిపించారని కొనియాడారు. కవులు, కళాకారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తాళ్ల సునీల్, లింగన్న, రాజేందర్, యాదగిరి, ఉప్పరపల్లి రాజు, యుగేందర్, గణేశ్, గుణశేఖర్, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నెక్కొండ : మండలంలోని అలంకానిపేటకు చెందిన చీకటి రవి (49) వరంగల్‌లోని ఎంజీఎంలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం రాత్రి మృతి చెందినట్టు ఎస్సై మహేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. రవి ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. ఈనెల 14 నుంచి కనిపించకుండా పోవడంతో కుటుంబీకుల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 4న నల్గొండ జిల్లా డిండి ఆర్టీసీ బస్టాండ్‌లో రవి గాయాలతో ఉన్న సమాచారం అందడంతో కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఎంజీఎంలో చేర్చారు. రవి పరిస్థితి విషమించి ఈనెల 5న రాత్రి మతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే సరైన ధర



ఖానాపురం : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ రామస్వామి, హరిబాబు

● ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి

ఖానాపురం : సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పండించిన పంటలకు సరైన ధర లభిస్తుందని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హరిబాబు తెలిపారు. మండలంలోని ఖానాపురం, ధర్మరావుపేట, మంగళవారిపేట గ్రామాల్లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం వారు ప్రారంభించి మాట్లాడారు. ధాన్యాన్ని ఆరబెట్టి పాడీ క్లీనర్‌తో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ఆన్‌లైన్‌లో వివరాలు పొందుపర్చి నిధుల జమకు సొసైటీ అధికారులు కృషి చేస్తారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఈఓ ఆంజనేయులు, వైస్ చైర్మన్ వేణు కృష్ణ, సిబ్బంది మేరుగు రాజు, వినయ్, డైరెక్టర్లు సునీత, కుమారస్వామి, భూషబోయిన రాజు, లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

రాయపర్తి : మండలంలోని బంధనపల్లి, కొత్తూరు, రాగన్నగూడెం, మైలారం తదితర గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బిర్రు రాధిక, నాయకులు కృష్ణారెడ్డి, నాగేశ్వర్‌రావు, సమ్మయ్య, ఉమ యాదగిరి, గోవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం

నర్సంపేట/నల్లబెల్లి : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత కల్పిస్తామని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి తెలిపారు. నల్లబెల్లి మండలంలోని ముచ్చింపులకు చెందిన బీఆర్ఎస్ నాయకులు నల్లబెల్లి మేఘం, ఇనగాల రవి, దైనంపల్లి సుమన్, గొలకొండ రవి, దూపెల్లి స్వామి, బొట్ల కిశోర్, తదితరులు పార్టీ మండల అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీలో బుధవారం చేరగా వారికి రాణాప్రతాప్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాణాప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. పార్టీలో చేరే వారికి సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. మెజార్టీ గ్రామాల్లో పార్టీ అభ్యర్థులు గెలిచే దిశగా కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు భానోతు వీరన్న, దుగ్గొండి మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లకొండ శ్రీను, నాయకులు తిరుపతి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పుతున్న రాణాప్రతాప్‌రెడ్డి

క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నర్సంపేట : విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని స్థానిక జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పాదెం కాంతారావు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు అంగోతు సంధ్య, శివరామ్‌ల తోపాటు వ్యాయామ ఉపాధ్యాయుడు కందుల స్వామిని పాఠశాల ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌ఎం కాఆంతారావు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని చెప్పారు. అండర్ –17 ఖోఖో బాలికల విభాగంలో సంధ్య, బాలుర విభాగంలో కుమార్, శివరాం ప్రతిభ చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులు జిల్లాస్థాయిలోనూ రాణించి మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.అరుణకుమారి, బి.రాజేశ్, ఎస్.వాణి, షారీ అసంతినా, బి.సురేశ్‌కుమార్, రవీందర్‌రెడ్డి, బి.రాజమౌళి, సుజాత, నిర్మల, స్వరూప, పద్మ, శ్రీలత, దివ్య తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు అండగా నిలవాలి

● కార్మికుడి కూతురికి రూ.లక్ష సాయం

చెన్నారావుపేట : పేద కుటుంబాలకు సమాజం అండగా నిలవాలని మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, కలామ్స్ ఫౌండేషన్ కార్యదర్శి పరికి మధుకర్, బీమండి ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు మెరుగు కుమార్ ఆకాంక్షించారు. మండలంలోని ఉప్పరపల్లికి చెందిన భవన నిర్మాణ రంగ కార్మికుడు చిరబోయిన అజేందర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా గ్రామంలోని ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య వర్గాలతోపాటు వ్యవసాయదారులు, మెపా, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు, బీమండి ఫ్రెండ్స్ గ్రూప్, భవన నిర్మాణ కార్మికులు కలిసి లక్ష రూపాయలు సమీకరించి రాజేందర్ కూతురు అంజలి పేరిట పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్, చిరంజీవి, మధుకర్, కుమార్ మాట్లాడారు. భవన నిర్మాణ, ఇతర రంగాల కార్మికులు అకాల మరణం చెందితే బాధిత కుటుంబాల దుస్థితి వర్ణనాతీతమని చెప్పారు. తొలుత రాజేందర్ చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు చిరుత వెంకటేశ్వర్లు, కొండ్రెడ్డి సాంబరెడ్డి, రుద్ర రాజు, పోగుల అశోక్, కాసాని రవి, కుక్కల రవి, తదితరులు పాల్గొన్నారు.

మంగళవారిపేటలో..

ఖానాపురం : మండలంలోని మంగళవారిపేటకు చెందిన వెంకటనర్సు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రూ.5 వేల సాయం అందజేశారు. తొలుత వెంకటనర్సు చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు రాజు, ఉపేందర్, సతీశ్, దూడయ్య పాల్గొన్నారు.

నివాళి

దుగ్గొండి : మండలంలోని మల్లంపల్లికి చెందిన ఫొటోగ్రాఫర్ అర్షం రాజేశ్ మృతి చెందగా అతడి మృతదేహానికి ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు బుధవారం నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సహాయ కార్యదర్శి పడాల మురళి, జిల్లా కమిటీ సభ్యుడు మండ కార్తీక్, మండల అధ్యక్షుడు బత్తిని అనిల్, నాయకులు ప్రవీణ్, పైడిమల్ల బాబా, రాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారమే ధ్యేయం

రాయపర్తి : రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పొలంబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు విద్యుత్ శాఖ వరంగల్ రూరల్ డివిజన్ డీఈ భిక్షపతి తెలిపారు. మండలంలోని తిర్మలాయపల్లిలో బుధవారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భిక్షపతి మాట్లాడారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

గీసుకొండ: ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, దళితులకు రాజ్యాధికారం కోసం మంద కృష్ణ కలిసి రావాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. మాలల మహా పాదయాత్ర మండల కేంద్రానికి బుధవారం చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దళితుల ఐక్యత కోసమే పాదయాత్ర చేస్తున్నానన్నారు. మాలమహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు నర్సింహస్వామి, జిల్లా అధ్యక్షుడు బొల్లం రాంకుమార్, మండల అధ్యక్షుడు నాంపల్లి శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.